# యేసు పునరుత్థానం

## పునరుత్థానుడైన క్రీస్తు శరీరంలో మన స్థానం మనకు నిత్యజీవాన్ని గూర్చిన నిశ్చయతను కలిగిస్తుంది.

పిల్లలకు బోధించేవారు E1bని చదవాలి

**ప్రార్థన :** "పరలోకపు తండ్రీ! నీ కుమారుడైన యేసును మా కొరకు మరణించడానికి పంపావు. ఆయనతోపాటు మమ్మల్ని కూడ లేపడం ద్వారా ఆయన యందు నూతన జీవాన్ని ఇచ్చినందుకు వందనాలు. నీ కుమారుడైన యేసు యొక్క శక్తి మరియు అధికారాన్ని బయలుపర్చడానికి ఈ అధ్యయనాన్ని ఉపయోగించుకో. ఆయనను మరణం నుండి లేపడం ద్వారా నీవా శక్తిని మరియు అధికారాన్ని చూపించావు కూడ."

**ఈస్టర్ సమయం కన్నా చాలా వారాల ముందే** జీవాన్నిచ్చే యేసు పునరుత్థానం చెందిన దినాన్ని ఉత్సవంగా **జరుపుకోవడానికి సిద్ధపడండి :** యేసు మరణం మరియు పునరుత్థానం, మరణం మీద ఆయన విజయం మొదలైన సంఘటనల పూర్వాపరాలను పిల్లలు గ్రహించడానికి మరియు ఆ సత్యాలను నేర్చుకోవడానికి మీరు ప్రత్యేకమైన అంశాలను రూపొందించాలి.

1. **మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

యేసు పునరుత్థానానికి దారి తీసిన సంఘటనలను సువార్తలలో కనుగొనండి.

యోహాను 12:1–11లో యేసు మరణించడానికి ముందు రోజైన **శనివారం** ఏం జరిగిందో చూడండి.

- లాజరు సోదరియైన మరియ, ఆయనను మరణం కొరకు సిద్ధపర్చడానికి ఏం చేసింది?

ఈస్టర్‌కు ముందు **ఆదివారం**నాడు ఏం జరిగిందో మత్తయి 21:1–13లో చూడండి.

- యేసు విజయోత్సవంతో యెరూషలేంలోకి ప్రవేశించడంలో నెరవేరిన ఏ ప్రవచనం జెకర్యా 9లో ఉంది?
- ఆయన ఎవరిని దేవాలయం నుండి తరిమేశాడు?

ఈస్టర్‌కు ముందు **సోమవారం** రోజున ఏం జరిగిందో మార్కు 11:15–18లో చూడండి.

- మతనాయకులకు యేసును చంపాలని అనిపించేలా ఆయనేం చేశాడు?

ఈస్టర్‌కు ముందు **మంగళవారం** రోజున జరిగిన దానిని మార్కు 11:27లో చూడండి.

- యేసు యొక్క అధికారాన్ని ప్రశ్నించిన మతనాయకులు, ఆయన బాప్తీస్మమిచ్చు యోహానును గూర్చి అడిగిన ప్రశ్నలకు ఎందుకు జవాబివ్వలేకపోయారు?

ఈస్టర్‌కు ముందు **బుధవారం** ఏం జరిగిందో? మార్కు 13వ అద్యాయంలో చూడండి.

- మార్కు 13:1–10 మరియు 21–27లో యేసు తన రెండవ రాకడను గూర్చి ఏం చెప్పాడో చూడండి.
- యేసు మహిమతో తిరిగి రాకముందు అన్ని దేశాలు ఏం వినవల్సి ఉందో మార్కు 13:10లో చూడండి.
- యేసు ఎప్పుడు తిరిగి వస్తాడో ఎవరికీ తెలియదని మార్కు 13:32–33లో చూడండి.

ఈస్టర్‌కు ముందు **గురువారం** ఏం జరిగిందో మార్కు 14:12–72లో చూడండి.

- పస్కా పండుగ సమయంలో యేసు ఏర్పరచిన ఆచారమేది?
- తన్నుతాను సమర్పించుకొంటూ ఆయన చేసిన గొప్ప ప్రార్థన.
- ప్రధాన యాజకుడు కోపంతో ఎందుకు బట్టలు చింపుకొన్నాడు?
- యేసు నెరుగనని చెప్పి తర్వాత పశ్చాత్తాపపడి ఏడ్చిందెవరు?

ఈస్టర్‌కు ముందు **శుక్రవారం** రోజు ఏం జరిగిందో మార్కు 15లో చూడండి.


- యేసుకు బదులుగా ఎవరు విడుదల చేయబడ్డాడో 1-11 వచనాలలో చూడండి.
- సైనికులు యేసును ఏ విధంగా అపహసించారో 12-20 వచనాలలో చూడండి.
- యేసును సిలువవేసే కార్యక్రమాన్ని నిర్వహించిన శతాధిపతి చివరకు ఆయనను గూర్చి ఏమన్నాడో 21-39 వచనాలలో చూడండి.
- వారు యేసు శరీరాన్ని ఏం చేశారో 40-47 వచనాలలో చూడండి.

భక్తిహీనులను మరియు భక్తిపరులను మరణం నుండి ఎవరు లేపుతారో **యోహాను 5:24-29లో చూడండి.**

**లూకా 24**వ అధ్యాయంలో క్రింది విషయాలు కనుగొనండి.

- వారంలో ఎన్నవ దినాన యేసు మరణం నుండి తిరిగి లేచాడు *(మొదటి వచనం)*
- యేసు చెప్పిన ఏ మాటలను దేవదూత శిష్యులకు జ్ఞాపకం చేశాడు? *(2-9 వచనాలు)*
- పునరుత్థానుడైన యేసు వివరించిన ఏ విషయాలు ఇద్దరు ప్రయాణీకుల హృదయాలను మండించాయి? *(10-35 వచనాలు)*
- తాను దయ్యం కాదని యేసు ఏ విధంగా ఋజువు చేసుకొన్నాడు? *(36-45 వచనాలు)*
- దేని కొరకు సాక్షులుగా ఉండాలని యేసు తన శిష్యులకు చెప్పాడు? *(46-48 వచనాలు)*

యేసు ఎన్ని రోజుల వరకు తన శిష్యులకు కనబడ్డాడని **అ॥కా॥ 1:3**లో వ్రాయబడింది?



యేసు తన శిష్యులకు చేసిన తుది వాగ్దానమేమిటో **అ॥కా॥1:1-9**లో కనుగొనండి.

**1 కొరింథి.15**లో ఈ క్రింది విషయాలు కనుగొనండి.

- ఒకవేళ యేసు మరణం నుండి తిరిగి లేవనట్టయితే విశ్వాసులకేమి నిరీక్షణ ఉండేది? (12-20 వచనాలు)
- యేసు ఎందుకు కడపటి ఆదాముగా పిలువబడ్డాడు? (21-26 మరియు 45-50 వచనాలు)
- మన నూతన శరీరం ఏ విధంగా పూర్తిగా భిన్నమైంది? (27-44 వచనాలు)

**అ॥కా॥ 2:22-36**లో పేతురు పెంతెకోస్తు దినాన సువార్తను ప్రకటించినప్పుడు యేసు పునరుత్థానానికి ఎంత ప్రాముఖ్యత నిచ్చాడో కనుగొనండి.

- అపొస్తలులు ప్రకటించిన సువార్తలో యేసు పునరుత్థానమును గూర్చిన సత్యమే ప్రధానంగా ఉండేది. ఉదా: అ॥కా॥3:12-21; 4:1-3; 13:15-41; 17:2-3; 26:1-23.

**2. ఈస్టర్‌కు ముందు మరియు తర్వాత చేపట్టవల్సిన కార్యక్రమాలను మీ జతపనివారితో కలిసి రూపొందించుకొండి.**

- యేసు పునరుత్థానమును గూర్చిన సంతోషకరమైన వార్తను మరియు దానిలో మన భాగాన్ని స్నేహితులకు మరియు బంధువులకు వారి ఇండ్లకు వెళ్ళి చెప్పండి.
- పునరుత్థానుడైన యేసును కలుసుకొన్న తర్వాత తన జీవితం పూర్తిగా ఎలా మారిపోయిందో పౌలు అ॥కా॥22:1-22లో చెప్పినట్టుగా ప్రతి విశ్వాసి చెప్పడానికి సహాయం చేయండి.

**మీ తోటిపనివారితో కలిసి ప్రత్యేకమైన ఈస్టర్ ఆరాధనను రూపొందించుకొండి.**

**3. ప్రస్తుత అవసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.**

పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను, కవితను ప్రశ్నలను ప్రదర్శించేలా చూడండి.

యేసు పునరుత్థానానికి ముందు జరిగిన సంఘటనలను ఒకసారి సమీక్షించండి. యేసు పునరుత్థాన దృశ్యాన్ని ప్రదర్శించండి. లూకా 24. (మొదటి భాగము) యేసు పునరుత్థానం ఎందువల్ల అత్యంత ప్రాముఖ్యమైనదో వర్ణించండి.

- మన నిత్యజీవాన్ని దేవుడు ఒక చారిత్రాత్మక అంశం ఆధారంగా నిర్ణయించాడు. యేసు మరణాన్ని జయించి తిరిగి లేచాడు. మరియు తన శరీరంలో భాగంగా విశ్వాసులను కూడ మరణం నుండి లేపుతాడు. ఎఫెసి 2:4–6; 1 కొరింథి 12:27 మరియు రోమా 6:5–11.
- యేసు మరణంవలె ఆయన పునరుత్థానం కూడ ఆయన రక్షణ కార్యంలో ఒక భాగం. ఆయన రక్తం క్షమాపణ నిచ్చింది. ఆయన పునరుత్థానం మరియు దానిలో మనం పాలుపుచ్చుకోవడం నిత్యజీవాన్ని గూర్చిన నిశ్చయత నిచ్చింది. 1 కొరింథి 15:17–26.
- మరణించిన తర్వాత మనం దయ్యాలుగా మారం లేదా మరో రూపంలోకి మారం, కాని క్రీస్తు యొక్క మహిమకరమైన సన్నిధిలోకి ప్రవేశించి ఆయనను ముఖాముఖిగా చూస్తాము. ప్రకటన 22:3–5 మరియు 1 యోహాను 3:2.

1 కొరింథి 15లోని గొప్ప సత్యాలను వివరించండి (1 భాగంలో పేర్కొనబడ్డాయి)

యోహాను 11:25ను కంఠస్థం చేయండి.

**ప్రభురాత్రి భోజనాన్ని** పరిచయం చేయడానికి : మనం రొట్టెను తింటున్నప్పుడు, పునరుత్థానుడైన క్రీస్తు అక్కడున్నాడని వివరించండి.

ఇద్దరు ముగ్గురు కలిసి ఒక జట్టుగా విడిపోయి ఒకరినొకరు ప్రోత్సహించుకొండి, ప్రణాళికలు తయారు చేసుకొండి ఒకరికొరకొకరు ప్రార్థించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net